క్లుప్తంగా

ప్రతిష్టకు ఆలయం ముస్తాబు

అద్దంకి: గుండ్లకమ్మ పునరావాస కాలనీ అయిన వైఎస్సార్ కాలనీలో ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద మంజూరైన కాశీవిశ్వేశ్వరాలయ ప్రతిష్టకు సిద్ధం అవుతోంది. వచ్చే నెల 3వ తేదీన దేవతామూర్తులు, బొడ్డురాయి, ప్రతిష్ట చేసేందుకు ముహూర్తం ఖరారు చేసినట్లు కాలనీ ప్రతినిధి రామిరెడ్డి ఆదిరెడ్డి తెలిపారు. ముంపు గ్రామమైన ధేనువకొండలో కాశీ విశ్వేశ్వరస్వామి దేవాలయం ఉండేదని, అక్కడి వారిలో కొందరికి మండలంలోని వేలమూరిపాడు గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన పునరావాస కాలనీలో ప్లాట్లు కేటాయించడంతో అక్కడ లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకున్నట్లు ఆదిరెడ్డి తెలిపారు.

అనారోగ్యంతో మాజీ జెడ్పీటీసీ మృతి

చీరాల టౌన్: చీరాల మండలం మాజీ జెడ్పీటీసీగా పనిచేసిన బోయిన వెంకన్న (80) అనారోగ్యంతో శనివారం తెల్లవారు జామున మృతిచెందారు. మండలంలోని ఈపురుపాలెం పంచాయతీ బోయినవారిపాలెం గ్రామానికి చెందిన బోయిన వెంకన్న 2001లో చీరాల జెడ్పీటీసీగా పనిచేశారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మృతిచెందిన మాజీ జెడ్పీటీసీ వెంకన్న మృతదేహానికి పలువురు రాజకీయ పార్టీల నేతలు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, ఇతర నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియలను బోయినవారిపాలెం గ్రామంలో నిర్వహించారు.

రేపు కారంచేడులో స్పందన రద్దు

కారంచేడు: విజయదశమిని పురస్కరించుకొని ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సోమవారం, మంగళవారం ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ప్రకటించినందున సోమవారం జరగాల్సిన స్పందన కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు తహశీల్దారు ఎస్ వెంకటరత్నం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పండుగ సెలవు దినాలు కావడంతో అధికారులు అందుబాటులో ఉండరని ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు మేలు

- శిబిరాల్లో ఆధునిక వైద్య పరీక్షలు
- రోగుల నుంచి భారీ స్పందన

సంతమాగులూరు (అద్దంకి రూరల్): జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు మెరుగైన వైద్యం అందుతుందని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. శనివారం మండలంలోని కొమ్మాలపాడు గ్రామ సచివాలయం పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

చీరాల టౌన్: పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీడీవో కే నేతాజీ అన్నారు. మండలంలోని దేవాంగపురి గ్రామ పంచాయతీలోని సచివాలయం-2 పరిధిలోని ప్రజలకు బీవీ అండ్ బీఎస్ హైస్కూల్లో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 372 మందికి వైద్య సేవలు, రక్త పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరంలో ఆర్‌బీకే చైర్మన్ రమణా



మెడికల్ కిట్ అందజేస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అంకాళరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బుర్ల సాంబశివరావు, ఈవోఆర్డీ మురళీబాపూజీ, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు ఉన్నారు.

531 మందికి వైద్య పరీక్షలు..

పర్చూరు (చినగంజాం)/మార్టూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్నంబొట్ల వారిపాలెం గ్రామంలో శనివారం 531 మంది వైద్యపరీక్షలు నిర్వహించారు. వైద్యులు డాక్టర్ జెస్సీరాణి, డాక్టర్ జీ సురేష్ బాబు,డాక్టర్ బీ మనోజ్ చంద్ర, డాక్టర్ జీ హేమదుర్గ, డాక్టర్ ఎం నాగరాజులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో వీ ప్రద్యుమ్నకుమార్, ఎంపీటీసీ చెన్నుపాటి రమాదేవి, ఎంఈఓ వెంకటరామయ్య, పంచాయతీ కార్యదర్శి కే రాణి, నెల్లూరి అనంతమ్మ, సచివాలయ సిబ్బంది, వలంటీర్‌లు పాల్గొన్నారు.

■ మార్టూరు మండలం నాగరాజుపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన వైద్య శిబిరంలో డాక్టర్లు 536 మంది రోగులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు రామచంద్రారెడ్డి, అశోక్‌రెడ్డి, రేష్మా సుల్తానా, నిహారికా, సర్పంచ్ దాసరి నరేంద్రబాబు, ఎంపీడీఓ జీ. నితిన్, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఈఓఆర్డీ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి మురళికృష్ణ, ఏఎన్ఎమ్‌లు, ఆశలు పాల్గొన్నారు.

ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యం..

బల్లికురవ: ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా గ్రామ గ్రామాన జేఏఎస్ క్యాంపులు నిర్వహిస్తున్నారని జిల్లా రైతు అధ్యక్షుడు, మండల పార్టీ అధ్యక్షుడు చింతల పేరయ్య అన్నారు. శనివారం వైదన గ్రామంలో జరిగిన క్యాంపులో 380 మందికి వివిధ రకాల పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మీ, సర్పంచ్ మేడా జయలక్ష్మీ, ఎంపీడీవో సీహెచ్ కృష్ణ, ఐసీడీఎస్ సీడీపీవో సుధ, ఈవోఆర్డీ సుమతి, మేడా శివదుర్గా బ్రహ్మయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రామనాథంబాబుకి పలువురి పరామర్శ



సీతారావమ్మకు నివాళులర్పిస్తున్న ఆమంచి



నివాళులర్పిస్తున్న ఎంపీ సురేష్

పర్చూరు (చినగంజాం): ఉమ్మడి ప్రకాశం జిల్లా మాజీ డీసీఎంఎస్ చైర్మన్ రావి రామనాథంబాబు మాతృమూర్తి సీతారావమ్మ (76) శుక్రవారం ఆమె స్వగ్రామమైన అడుసుమల్లిలో మృతి చెందారు. ఆమె పార్థీవ దేహాన్ని శనివారం పలువురు నేతలు సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. రామనాథంబాబుని పరామర్శించి తమ ప్రగాఢసానుభూతిని తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని దేవుడిని ప్రార్థించారు. సీతారావమ్మ కుటుంబ సభ్యులకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని నేతలు తెలిపారు. మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో బాపట్ల ఎంపీ నందిగం సురేష్, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, వైఎస్సార్ సీపీ పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్, శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాచిన కృష్ణచైతన్య, రాష్ట్ర మార్కెటింగ్ అండ్ కో ఆపరేటివ్ ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు లింగిశెట్టి రామాంజనేయులు, గడ్డం మస్తాన్‌వలి తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే జగనన్న లక్ష్యం

- నియోజకవర్గ ఇన్‌చార్జ్ కృష్ణమోహన్

తిమిడెదపాడు (కారంచేడు): రాష్ట్రంలో ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా మన ముఖ్యమంత్రి, వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సుపరిపాలన సాగుతోందని వైఎస్సార్ సీపీ పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. శనివారం ఆయన మండలంలోని తిమిడెదపాడు, ఆదిపూడి, యర్రంవారిపాలెం గ్రామాల్లో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి ప్రజలతో మాట్లాడారు. నాలుగన్నర ఏళ్లుగా జగనన్న రాష్ట్రానికి అందిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, పేద ప్రజలకు అందిస్తున్న అన్ని రకాల సంక్షేమ కార్యక్రమాలపై ఆయన ప్రజల్లో అవగాహన కల్పించారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అన్ని ప్రాంతాల, వర్గాల ప్రజలకు అవసరమైన అన్ని కార్యక్రమాలను మనందరికీ చేరువ చేస్తున్న ఘనత మన జగనన్నకే సాధ్యమైందన్నారు. అక్టోబర్ 30వ తేదీ నుంచి రాష్ట్రంలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల ద్వార గ్రామాల్లో పేద ప్రజలందరికీ అవసరమైన మెరుగైన వైద్యంను ఉచితంగా అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, వైస్ ఎంపీపీ ఐనంపూడి వనజ, మాజీ ఏఎంసీ చైర్మన్ జువ్వా శివారామప్రసాద్, మండల పార్టీ కన్వీనర్ దండా చౌదరిబాబు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు అనీల్‌బాబు, దగ్గుబాటి రామకృష్ణ, జేసీఎస్ మండల కన్వీనర్ యార్లగడ్డ శ్రీకాంత్, పాపారావు, మండల కోఆప్షన్ మెంబర్ నూర్‌అహ్మద్, కారుమూడి సుబ్బారెడ్డి, తోకల కృష్ణమోహన్, కొడాలి ధర్మానందరావు, సతీష్, రాంమ్మోహనరావు, చల్లా సుబ్బారెడ్డి, యర్రం లక్ష్మారెడ్డి, సర్పంచ్‌లు ఈవూరి మాధవి, నాదెండ్ల నాగరాజు, ఎంపీటీసీలు భవనం పద్మావతి, కోటేశ్వరమ్మ, ఎంపీడీఓ డీ విజయలక్ష్మి, ఈఓపీఆర్డీ రమేష్‌బాబు నాయకులు పాల్గొన్నారు.



గడప గడపకు కార్యక్రమంలో ఆమంచి

50 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక



వైఎస్సార్ సీపీలో చేరిన హనుమంతరావును అభినందిస్తున్న ఆమంచి

తిమిడెదపాడు (కారంచేడు): మండలంలోని తిమిడెదపాడు గ్రామంలో టీడీపీకి ఎదురుదెబ్బ తగిలింది. శనివారం రాత్రి తిమిడెదపాడు గ్రామంలో టీడీపీ స్థాపించినప్పటి నుంచి టీడీపీ నాయకుడిడిగా ఉన్న బోడావుల హనుమంతరావు వైఎస్సార్ సీపీ పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ సమక్షంలో చేరారు. గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దండా చౌదరిబాబు ఆధ్వర్యంలో కార్యక్రమంలో హనుమంతరావు వర్గానికి చెందిన 10 కుటుంబాలకు చెందిన సుమారు 50 మంది వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, కొట్టే ప్రభుదాసు, దాసి నరసింహారావు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

లలితా త్రిపుర సుందరీదేవిగా అమ్మవారు



సాక్షి నెట్‌వర్క్: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు శనివారం అమ్మవారు లలితా త్రిపుర సుందరీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.